క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న నోడల్ అధికారి కల్పన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కాలేజీ విద్యార్థులు జయంత్, రుషిప్రీతం ఖోఖో విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించిన విద్యార్థులను సోమవారం ఇంటర్‌నోడల్ అధికారి కల్పన అభినందించారు. ప్రిన్సిపాల్ బండారి సురేశ్ ఉన్నారు.

బీజేపీలో చేరికలు

మంథని: ముత్తారం మండలం ఖమ్మంపల్లి, మంథని మండలం నాగెపల్లికి చెందిన మహిళలు సోమవారం బీజేపీలో చేరారు. మంథనిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

పెద్దపల్లిరూరల్: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు ముందుకు సాగాలని కాకతీయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఫణీంద్రకుమార్ అన్నారు. సోమవారం ట్రినిటి ఎంబీఏ విద్యార్థులకు ఓరియంటేషన్ డే నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశ్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, ఆరీఫ్, కౌసల్య, రామ్మోహన్, రమేశ్, శ్రీలత, సాయి, శ్రావణి పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలంలోని పలు రైస్‌మిల్లులపై సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. సివిల్ సప్లై నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని స్థానిక రైస్‌మిల్లర్లు ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకుంటున్నారనే సమాచారం మేరకు సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ హైదారాబాద్ అధికారులు ప్రభాకర్, జంగయ్య, కృష్ణ, సివిల్ సప్లై డీటీసీఎస్ శంకర్‌గౌడ్, స్థానిక అంబుజా(నారాయణాపూర్), మహేశ్, శ్రీనివాస్, మహేంద్ర(పూసాల) రైస్‌మిల్లులను తనిఖీ చేశారు. విచారణ చేసిన రిపోర్ట్‌ను సివిల్ సప్లై కమిషనర్‌కు నివేదిస్తామని అధికారులు పేర్కొన్నారు.

నేషనల్ అవార్డుకు లక్ష్మణ్‌కుమార్ ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన శ్రీవాణి పాఠశాల నిర్వాహకులు గూళ్ల లక్ష్మణ్ కుమార్ నేషనల్ అవార్డు–2023 గాను ఎంపికైనట్లు జాతీయ అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. 15న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్‌కు అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్, కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కమిటీలో మంథనివాసులకు చోటు

మంథని: కాంగ్రెస్ జిల్లా కమిటీలో మంథని ప్రాంతానికి చెందిన పలువురికి చోటు కల్పించారు. మండలంలోని ఆరెంద గ్రామానికి చెందిన నూకల బానయ్యకు జిల్లా ఉపాధ్యక్షుడిగా, గుంజపడుగు గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఊదరి శంకర్‌ను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ ఠాకూర్ నియామక పత్రాలు అందజేశారు. అలాగే పీసీసీ మీడియా కన్వీనర్‌గా మంథనికి చెందిన మేడగోని కమలాకర్‌ను నియమించారు.

గ్రామాభివృద్ధికి కృషి



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లిలో రూ.80లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణానికి సోమవారం సర్పంచ్ వీరగోని సుజాతతో కలిసి ఎంపీపీ పనులను ప్రారంభించారు. ఎంపీటీసీ పులి అనూష, ఉపసర్పంచ్ మధు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ దీకొండ శ్రీనివాస్, మాజీ చైర్మన్ వీరగోని రమేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, డైరెక్టర్ వడ్కాపురం ఆంజనేయులు, కార్యదర్శి ప్రశాంత్, వార్డుసభ్యులు ఉన్నారు.

ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించండి

- బల్దియాలో కోడ్ అమలుకు 12 టీంలు
- ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు
- ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్



సిబ్బందితో సమీక్షిస్తున్న కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ ప్రకారం రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు, గోడలపై రాతలు వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ సిబ్బందిని ఆదేశించారు. తన ఛాంబర్‌లో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావుతో కలిసి సోమవారం టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నగరంలోని 12 జోన్ల పరిధిలో యుద్ధప్రాతిపదికన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించాలన్నారు. ప్రభుత్వ సంస్థలకు చెందిన భవనాలు, గోడలపై రాసిన రాజకీయ ప్రచార రాతలను వెంటనే సున్నంతో తుడిపేయాలన్నారు. కోడ్ పకడ్బందీగా అమలయ్యేలా టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

బల్దియలో కోడ్ అమలుకు 12టీంలు

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయడానికి 50 డివిజన్లలో పర్యవేక్షణ చేపట్టడానికి 12 టీంలను ఏర్పాటు చేస్తూ సోమవారం రాత్రి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని 12 జోన్లలో ఏర్పాటు చేసిన టీంలో ముగ్గురు నుంచి నలుగురు చొప్పున సుమారు 165 మంది సిబ్బందికిపైగా వార్డుల వారీగా కేటాయించారు. ఈ టీంలను పర్యవేక్షించడానికి ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, నాగభూషణం, సునీల్‌కుమార్‌ను నియమించారు. 1వ డివిజన్ నుంచి 25వ డివిజన్ల వరకు మోడల్ కోడ్ అమలు పూర్తిస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ ఆర్.సతీశ్‌కు, 26 నుంచి 50వ డివిజన్ వరకు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం.తిరుపతమ్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే 50 డివిజన్ల పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి పర్యవేక్షణ బాధ్యతలను మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావుకు అప్పగించారు. ఉత్తర్వులను ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ఎజెండా



భూమిపూజ చేస్తున్న మేయర్ అనిల్‌కుమార్

జ్యోతినగర్: రామగుండం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రధాన ఎజెండా అని మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ రెండో డివిజన్‌లో యాదవ సంఘ భవనం, నాయీ బ్రాహ్మణ సంఘ భవనాల నిర్మాణాలకు ఆయన కార్పొరేటర్ రమణారెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంపుల ఓదెలు యాదవ్, గుర్రాల మల్లేశ్, సతీశ్, కొమురయ్య, శంకర్, పసుల ప్రకాశ్, మాదరవేణి సమ్మయ్య, సందెవేన రాజయ్య, నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కంది చంద్రయ్య, వేయిగండ్ల సదానందం, విజయ్, మధునయ్య పాల్గొన్నారు.

సుందరీకరణలో రామగుండం టాప్

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ సుందరీకరణలో టాప్ ప్లేస్‌లో ఉందని నగర మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం 23వ డివిజన్ ఆటోనగర్‌లో మీడియన్ నందు లీనియర్ పార్కు నిర్మాణానికి పట్టణ ప్రగతి నిధుల నుంచి రూ.30లక్షలతో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, అచ్చె వేణు, కాంట్రాక్టర్ మాచిడి మహేందర్, దాసరి ఆనంద్ పాల్గొన్నారు.

ఎలక్షన్ కోడ్ కూసింది.. ఫ్లెక్సీ తొలగింది



కోల్‌సిటీ: ఫ్లెక్సీలను తొలగిస్తున్న సిబ్బంది



సుల్తానాబాద్‌లో..

కోల్‌సిటీ: అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రాజకీయ పార్టీల ప్రచార ఫెక్సీలు, జెండాలను కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ ఆదేశాలతో టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ సిబ్బంది తొలగించారు. అన్ని రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, వాల్ రైటింగ్‌లు ఉండకూడదనే ఎన్నికల నిబంధనలను రామగుండంలో అమలులోకి తీసుకొచ్చారు.

పార్టీ జెండాలు తొలగింపు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి చుట్టుపక్కలా ఉన్న వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, కటౌట్లను సిబ్బంది తొలగించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

జూలపల్లి: పేదల సంక్షేమ ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపూర్, వడ్కాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దని, పేదల కోసం పనిచేసే ప్రభుత్వానికి మద్దతు తెలిపి, మరోసారి గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ రమాదేవి, వైస్ చైర్మన్ రమేశ్, సర్పంచులు నర్సింహయాదవ్, నాయకులు పూరెల్ల గంగయ్య, శ్రీనివాస్, అంజయ్య, లక్ష్మన్, నరేశ్, తమ్మడవేని మల్లేశ్, శ్యాం, నర్సింగం ఉన్నారు.

బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డుకు బాలయ్య ఎంపిక

గోదావరిఖనిటౌన్: బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు–2023కు ప్రముఖ సింగర్ అంబాల బాలయ్య ఎంపికైనట్లు అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ అవార్డును అక్టోబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అందజేయనున్నట్లు తెలిపారు. అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బాలయ్యకు అందజేశారు.

ఎన్టీపీసీ ఉద్యోగికి డాక్టరేట్



డాక్టరేట్ ప్రశంసాపత్రం అందుకుంటున్న కనకయ్య

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థలో ఆఫ్‌సైట్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కనకయ్య డాక్టరేట్ అందుకున్నారు. ఘనా వెమ్మిక్ యూనివర్సిటీ, గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవ చేసినందుకు గాను డాక్టరేట్ అందించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

రామగిరి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద అన్నారు. సోమవారం మండలంలోని రత్నాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ పల్లె ప్రతిమ, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఎంపీటీసీ దర్ముల సంపత్, ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి పాల్గొన్నారు.

కల్వచర్లలో పంచాయతీ భవనం ప్రారంభం

మండలంలోని కల్వచర్లలో పంచాయతీ భవనాన్ని సోమవారం సర్పంచ్ గంట పద్మ ప్రారంభించారు. ఎంపీటీసీ కొట్టె సందీప్, ఉపసర్పంచ్ కనకయ్య, కోఆప్షన్ సభ్యులు జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీడీపీ నిధుల కింద మంజూరైన రూ.4లక్షలతో గ్రామంలో నాలుగు చోట్ల సెంట్రల్ లైటింగ్ పనులను ఆదివారం రాత్రి ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి ప్రారంభించారు. పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, అడవిశ్రీరాంపూర్, ముత్తారం సర్పంచులు తుంగాని సమ్మయ్య, తూటి రజిత, నాయకులు బియ్యాని శివకుమార్, అల్లం కుమారస్వామి, గాదం శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామగుండం: పట్టణంలోని బీథర్మల్ విద్యుత్ కేంద్రంలోని 33కేవీ మరమ్మతు దృష్ట్యా మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు రామగుండం ట్రాన్స్‌కో ఏఈ బేతి దామోదర్‌రావు తెలిపారు.

✦ పంచాయతీ పక్కాభవనానికి శంకుస్థాపన

ఓదెల: మండలంలోని బీమారిపల్లె గ్రామపంచాయతీ పక్కాభవనానికి సర్పంచ్ కల్లెపల్లి సరిత సోమవారం శంకుస్థాపన చేశారు. ఉపసర్పంచు రంగు ప్రతిభ, ఎంపీటీసీ ఐరెడ్డి సరోజన, వార్డుసభ్యులు చదువు శ్రీనివాస్‌రెడ్డి, మాధవి, మధు, మిట్టపల్లి రాజయ్య, పోచమ్మ, మధునయ్య పాల్గొన్నారు.

✦ పనులు కాకున్నా.. ప్రారంభోత్సవాలా!

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికాకపోయినా ఆగమేఘాల మీద ప్రారంభించి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ప్రజలను మోసగిస్తున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సురేశ్‌గౌడ్, జగదీశ్ ఆరోపించారు. 9ఏళ్ల పాలనలో పెద్దపల్లిలో ఎన్నికోట్ల నిధులు కేటాయించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

✦ భవన నిర్మాణానికి భూమిపూజ

జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ పద్మ శ్యాం సోమవారం ఉదయం భూమిపూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో నిర్మించనున్న నూతన భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఉపసర్పంచ్ నర్సింగం, కార్యదర్శి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

✦ రియాజ్‌ను కలిసిన డిస్మిస్ కార్మికులు

గోదావరిఖని: డిస్మిస్ కార్మికులు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌ను సోమవారం కలిశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం రియాజ్ మాట్లాడుతూ సింగరేణి యజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌తో 95శాతం మందికి నష్టం కలిగిందన్నారు. యజమాన్యం విధించిన షరతులను రద్దు చేసి వన్‌టైం సెటిల్‌మెంట్ కింద డిస్మిస్ కార్మికులందరికీ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులు రాకేశ్, రమేశ్, మహేందర్, అవినాష్, కిషోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦ చేగువేరా వర్ధంతి

పెద్దపల్లిరూరల్: గెరిల్లా పోరాట యోధుడు చేగువేరా వర్ధంతి సోమవారం పెద్దపల్లిలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాచర్ల అంజి, మార్కపురి సూర్య, నాయకులు నాగరాజు, స్టాలిన్, రాజు, అజయ్, విజయ్, నవీన్, తేజ పాల్గొన్నారు.

✦ హెల్త్ సబ్‌సెంటర్ ప్రారంభం

కమాన్‌పూర్: మండంలోని పేరపల్లిలో నిర్మించిన హెల్త్ సబ్‌సెంటర్‌ను ఎంపీపీ రాసకొండ లక్ష్మి సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ తొగరి అన్నపూర్ణ, వైద్యాధికారి అశోక్‌కుమార్, గ్రామ వైద్యాధికారి సంగీత, ఏఎన్ఎం బాలభారతి, ఇందిర, కార్యదర్శి రాజ్యలక్ష్మి, నాయకులు రవి, అశోక్ పాల్గొన్నారు.

✦ పల్లె దవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన

ధర్మారం: మండలంలోని కటికెనపల్లిలో పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులకు సోమవారం సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి శంకుస్థాపన చేశారు. సర్పంచు కారుపాకల రాజయ్య, ఎంపీటీసీ సూరమల్ల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు సాయిలు, నాయకులు మాజీ సర్పంచు బుచ్చిరాములు, రవి, కనకలక్ష్మి, విజయ, తిరుమల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

✦ రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్‌గా రామారావు

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: పెద్దపల్లి జిల్లా రైతబంధు సమితి కోఆర్డినేటర్‌గా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లికి చెందిన, మాజీ ఎంపీపీ పాల రామారావును నియమిస్తూ సోమవారం రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ రాఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎట్టకేలకు మైదానంలో విద్యుత్ లైట్లు



స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ: గోదావరిఖని శారదానగర్‌లోని పీజీ కాలేజీ మైదానంలో ఎట్టకేలకు సోమవారం వాకర్స్ సౌకర్యార్థం విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు మొదలయ్యాయి. పీజీ కాలేజీ మైదానంలో స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో తెల్లవారుజామున, రాత్రి వాకింగ్ చేయడానికి వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కొంతకాలంగా మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు వంగ శ్రీనివాస్‌గౌడ్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. స్తంభాలు, లైట్ల ఏర్పాటుకు టెండర్లు ప్రక్రియ పూర్తియినా, పనులు చేపట్టకుండా అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించారు. శ్రీనివాస్‌గౌడ్ ఒత్తిడితో సోమవారం ఉదయం పనులు మొదలెట్టారు.

పట్టణ సుందరీకరణే లక్ష్యం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లిలో సోమవారం పలువార్డుల్లో రూ.2కోట్ల వ్యయ అంచనాలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్ ఉన్నారు.

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శికి వినతి



వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లోని మూడో డివిజన్ మేడిపల్లి ఎస్సీకాలనీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలుకై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్‌రజత్ కుమార్‌కు హైదరాబాద్‌లోని సచివాలయంలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్‌తో పాటు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు సమయంలో భూములు తీసుకున్నారని, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టును ఆనుకుని ఉన్న మేడిపల్లి ఎస్సీకాలనీని మాత్రం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయలేదన్నారు. సానపురి శ్రీనివాస్, రామ్‌టెంకీ మల్లేశ్, మేకల పోశం, శ్రీనివాస్ ఉన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని సోమనపల్లి, పొట్యాల, టీటీఎస్ అంతర్గాం, ఎల్లంపల్లి, ముర్మూర్ గ్రామాల్లో రూ.6కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను సోమవారం ఎంపీపీ దుర్గం విజయ శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ ఆముల నారాయణ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, సర్పంచులు సత్య, నీరజ, వెంకటమ్మ, రవీందర్, స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతినాయక్ తదితరులు ఉన్నారు.

‘అరాచక పాలనను అంతమొందిద్దాం’



ప్రచారం చేస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో సాగిస్తున్న అరాచక పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని, ఓటు అనే ఆయుధంతో బీఆర్‌ఎస్‌ను భూస్థాపితం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడులో సోమవారం గడపగడపకూ విజ్జన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలపై అవగాహన కల్పించారు. పెద్దపల్లి మండలం కాపులపల్లికి చెందిన పలు పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన మ్యాదరవేని మల్లేశ్ ఆధ్వర్యంలో నాయకులు పార్టీలో చేరారు. ఎంపీటీసీ ఎడెల్లి శంకర్, నాయకులు తిరుపతి, చొక్కయ్య, శంకర్, స్వామి, రాజేశం, సాయి ఉన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు

మంథని: మంథని వ్యవసాయ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.1.70కోట్లు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్కెట్‌లో దుకాణాల సముదాయం కోసం వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, జెడ్పీచైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. 16 గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. వైస్‌చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు గొబ్బూరు వంశీ, ఉడుత లింగయ్య, లంభు ప్రభాకర్‌రెడ్డి, బాబా ఉన్నారు.

మహిళా ఆరోగ్య వికాస్ శిబిరం

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడుర్ గ్రామంలో వికాస తరంగిణి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో సోమవారం మహిళా ఆరోగ్య వికాస్ ఉచిత పరీక్ష శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన పోతురాజుల తిరుపతయ్య స్మారకార్థం అతని కుమారుడు ఎన్ఆర్ఐ పోతురాజుల రాధాకిషన్ వారి కుటుంబసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈవైద్య శిబిరంలో మహిళలకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 152 మంది మహిళలను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వేంనూర్ గ్రామంలో మంగళవారం శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్టీపీసీ వికాస తరంగిణి సభ్యురాలు దీపిక, సర్పంచ్ గోంద్ర చందర్, గోపు రామయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు భవన నిర్మాణం చేపడుతున్నట్లు మండల విద్యాధికారి ఛాయాదేవి అన్నారు. మన ఊరు మనబడి పథకం కింద ధర్మారం మండల నందిమేడారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంఈవో ప్రారంభించారు.

సంక్షేమ పథకాల అమలులో అగ్రస్థానం

జూలపల్లి: సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు రూ.13లక్షల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ నర్సింహయాదవ్‌తో కలిసి అందజేశారు. ఆర్‌ఐలు సదయ్య, సంపత్ ఉన్నారు.

దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించుకుందాం

ఎలిగేడు: వచ్చే ఎన్నికల్లో మూడోసారి దాసరి మనోహర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కప్పల ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రవీణ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ యూత్ మండలస్థాయి సమావేశం జరిగింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేసేలా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ యూత్ నాయకులు రాకేశ్, సుమన్, సురేశ్, అనిల్, సునీల్, ఆంజనేయులు, రాజు, నాగేంద్ర, నగేశ్, ప్రదీప్, అజయ్, శ్రావణ్, ప్రవీణ్, మధుకర్, ప్రశాంత్, పాల్గొన్నారు.


పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పోషక పదార్థాలను పరిశీలిస్తున్న ఎంపీపీ

ఎలిగేడు: గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ తానిపర్తి స్రవంతి అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ మాసోత్సవాలను సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాలు ఉండే ఆహార పదార్థాల గురించి, మిల్లెట్స్, ఆకుకూరలు, కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేసి వివరించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ భూర్ల సింధూజ, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకళ, సీహెచ్‌వో, హెచ్ఈ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బహుజన రాజ్యస్థాపనే బీఎస్పీ లక్ష్యం



ప్రదర్శనగా వెళ్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా చూడాలన్న సదాశయంతోనే మాన్యశ్రీ కాన్షీరాం బీఎస్పీని స్థాపించారని పెద్దపల్లి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. కాన్షీరాం వర్ధంతి సందర్భంగా పట్టణంలో ప్రదర్శనగా జెండా కూడలిలోని కాన్షీరాం విగ్రహం వద్దకు చేరుకున్నారు. పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగే ఎన్నికల నగారా సభలో పాల్గొనేందుకు తరలివెళ్లారు. నాయకులు రాజు, స్వప్న, వెంకటేశ్, బాబు, గోపాల్, అనిల్, రియాజ్, శారద, ప్రశాంత్, రంజిత్, సతీశ్‌యాదవ్, కొమురయ్య, రవికుమార్, రాహుల్, సాగర్ ఉన్నారు.